ANDHRA JYOTI, Vijayawada Regd. No. H 648 ★★★ Telephone: 4343

ఎండ్రిన్
అన్ని సైజుల ప్యాకింగ్‌లోను రెడీ స్టాకునుండి లభించును అన్నిచోట్ల డీలర్లు కావలెను
వివరములకు:
RAM MOHAN ENTERPRISES
వీరభద్రపురం, రాజమండ్రి. ఏలూరు రోడ్, విజయవాడ,
స్టాల్ నం॥ 11 గాంధీ మైదాన్, హైదరాబాదు

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు



సంపుటి 7 :: సంచిక 351 | విజయవాడ, జూన్ 24, 1967 శనివారం | 6 పేజీలు :: 12 పైసలు

కాంగ్రెసు పరాజయ కారణాలపై తీవ్రంగా తర్జన భర్జనలు

విధానాలలో కాక, నాయకత్వంలో లోపాలున్నట్టు పెక్కుమంది సభ్యుల సూచన

పరస్పర నిందారోపణలకు స్వస్తి చెప్పి, సంస్థ పటిష్ఠతకు కృషి చెయాలని ఎ. ఐ. సి. సి. లో శ్రీ కామరాజ్ విజ్ఞప్తి

న్యూఢిలీ, జూన్ 23—

అఖిల భారత కాంగ్రెసు కమిటీ సమావేశం నేడిక్కడ ప్రారంభమైనప్పుడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ తన తొలిపలుకులలో క్రిందటి జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు అపజయ కారణాలు రాష్ట్రానికి, రాష్ట్రానికి వేరుగా వున్న వన్నారు. మూడు పంచవర్ష ప్రణాళికలను విజయవంతంగా పూరి చేసుకొని, దేశం మహత్తర పురోభివృద్ధిని పొందినప్పటికీ పార్టీపట్ల ప్రజలలో అసంతృప్తి కలగడానికి కారణ మేమిటో ఆలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నిర్ణీత కార్యక్రమానికి బదులుగా శ్రీ ఎస్ ఎన్. మిశ్రా సూచనపై క్రిందటి జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు పరాజయ కారణాలను గురించి చర్చిజరిగినప్పుడు పార్టీ నాయకత్వం తీవ్రమైన విమర్శకు లోనైంది.

పార్టీ వైఫల్యానికి ఎవరినైనా నిందించవలసివస్తే, కాంగ్రెసు అధ్యక్షుడుగా తానే అధికంగా బాధ్యుడను కగలనని శ్రీ కామరాజ్ ఉద్ఘాటించారు.

తోటన విశాఖ సమయానికి సమావేశం వాయిదా వేయబడింది అసమగ్రంగా సాగిన చర్చ సందర్భంలో కదిపిన ఎన్నికలలో కాంగ్రెసు పై ఓటమికి పెక్కు ఇతర కారణాలతోపాటు నాయకత్వం లోపం కూడా కలదని శ్రీ మిశ్రా వ్యక్తపరచిన అభిప్రాయంతో ఎస్ కె పాటిల్ కీలక పంచారు

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ తన తొలిపలుకులలో దేశంలో ఎన్నికల అనంతరం ఏర్పడిన కాంగ్రెసేతర ఎక్కువ్యాలు అవలంబించిన వైఖరులు జాతీయ సమైక్యతకి భంగకరమైనవి పంచుచిత ప్రయోజనాలను ప్రోత్సహిస్తున్నవని హెచ్చరించారు.

తాము అనుభవిస్తున్న ప్రతి అనర్థానికి దౌర్బల్యానికి కేంద్రంలో కాంగ్రెసు నాయకత్వాలు ప్రదర్శిస్తున్న కాంగ్రెసేతర ఎక్కువ్యాలు విచ్ఛిన్నపడడం శోచనీయమని ఆయన పేర్కొంటారు.

సమష్టి లక్ష్యం, సమష్టి కార్యక్రమాల ప్రాతిపదికపై కాంగ్రెసుకు ఇతర పార్టీలకు మధ్య సహకారాన్ని పెంపొందించడానికి కృషి జరగాలని శ్రీ పాటిల్ విజ్ఞప్తిచేశారు.

పీహారుకు చెందిన శ్రీ కేదార్ పాండే చర్చ సందర్భంలో మాట్లాడుతూ పార్టీ ఉన్నత పదవుల పర్యవహణలో, పథాన నిర్ణయాలలో యువకులకు అవకాశం కల్పించాలని కోరారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ తన ప్రారంభోత్సవ లో ప్రస్తుతం దేశం ఆహార, ఆర్థిక రంగాలలో కిష్టతరమైన సమస్యలను ఎదుర్కొంటున్నదని. కేంద్రం రాష్ట్రాలు సమన్వయంగా కృషి చేసినప్పుడే దుస్థితి నుంచి ప్రజలను విముక్తులను కావించడం సాధ్యంకాగలదని పేర్కొన్నారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాలు తలపెట్టిన ప్రజాహిత కార్యక్రమాన్నిటిని విశాల దృక్పథంతో బలపరుస్తూ ప్రతిపక్షాల ఎత్తుగడలకు మాత్రం లోనుకారాదని శ్రీ కామరాజ్ కాంగ్రెసు వాదులను హెచ్చరించారు.

ఉదయం సమావేశంలో జరిగిన చర్చలో ప్రముఖ పాత్ర వహించిన శ్రీ పాటిల్ ఇండియాలో విభిన్న అభిప్రాయాలుగల రాజకీయ శక్తులమధ్య వైరుధ్యాలు పెచ్చుమీరి ప్రమాదకర పరిణామాల గురించి వివరించారు.

శ్రీ పాటిల్ ఇంకా ఇలా అన్నారు:

"ఒకరు అతివాది అనో, మరొకరు మితవాది అనో అనేది నేడు ప్రశ్నకాదు. రాజకీయ శక్తులలో వైరుధ్యం కొన్ని సమయాలలో పార్టీ అపజయాలకు కారణమైంది. ఉదాహరణకు మద్రాసులో డి. ఎం. కె. అభ్యర్థులు మూడేళ్ 17 వందల వోట్లు మాత్రమే సంపాదించి విజయాన్ని చేజార్చుకొని ఇందుకు రాజకీయ శక్తుల మధ్యగల వైరుధ్యమే కారణం ఒక రాజకీయ విశ్వాసం ఇతర పక్షాలతో కాంగ్రెసు చేతులు కలపలేకపోయింది.

సభాప్రారంభం

నేటి ఉదయం ఇక్కడ మౌలంకర్ ఆడిటోరియంలో ఎ.ఐ.సి.సి. సమావేశం ప్రారంభమైంది ఈ సమావేశం మూడు రోజులపాటు జరుగుతుంది.

గత జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ గట్టిదెబ్బ తిన్న తరువాత ఎ.ఐ.సి.సి. సమావేశం జరగడం ఇదే ప్రథమం.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ వేదికమీదకు వచ్చేటప్పటికి అడిటోరియం జనంతో క్రిక్కిరిసి పోయింది. శ్రీ కామరాజ్ తోపాటు శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీ అతుల్యఘోష్, శ్రీ హితేంద్రదేశాయ్, శ్రీ వి. వి. గిరి, శ్రీ జి.ఎల్. నందా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ వేదిక మీద ఆసీనులై వున్నారు.

మహాత్మాగాంధి పటమెత్తు తైలచిత్రం వేదిక వెనుకభాగాన అలంకరించబడింది దానికి ఇరువైపుల జవహర్‌లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలు ఉన్నాయి.

మహిళా సంయోజకుల "వందే మాతరం" జాతీయ గీతాలాపనతో సభా కార్యక్రమం ప్రారంభమైంది.

కాంగ్రెసు ప్రధాన కార్యదర్శులలో ఒకరైన శ్రీ టి మణ్యాన్ మైక్రోఫోను వద్దకు వచ్చి ఎన్నికలలో జరిగిన గత సమావేశం మినిట్సను ఆమోదించవలసిందిగా కోరారు కాంగ్రెసు అతివాదివర్గం నాయకుడు శ్రీయస్. యన్ మిశ్రా దానికి అభ్యంతరం చెప్పారు.

గత ఎన్నికలలో కాంగ్రెసు ఓటమికిగల కారణాలను చర్చించడానికి ఒక అధికార తీర్మానం ద్వారా అవకాశం కల్పించాలని శ్రీ మిశ్రా అన్నారు. 1964 ఎన్నికలలో కాంగ్రెసు పొందించిన విజయాలను గురించి ఆ సమ్మేళన సమావేశమైన ఎ. ఐ. సి. సి చర్చించిందని ఆయన అన్నారు

ప్రస్తుతం ఈ సమావేశంముందు పార్టీ వ్యవస్థకు సంబంధించి, పార్టీకార్యక్రమానికి సంబంధించి రెండుతీర్మానాలు ఉన్నదృష్ట్యా పై విషయాన్ని చర్చించడానికి తగినంత అవకాశముండాలని ఆయన అన్నారు.

గత ఎన్నికలలో కాంగ్రెసు పరాజయాలు చాలా తీవ్రమైనవని ఆ విషయాన్ని ఇతర విషయాలతో కలపడానికి వీలులేదని చెప్పిన సమాధానం శ్రీ మిశ్రాను సంతృప్తి పరచినట్లులేదు. ఎ.ఐ.సి.సి. సభ్యులను చిన్నపిల్లలుగా భావించవద్దని ఆయనఅన్నారు.

చర్చ ప్రారంభం

గత ఎన్నికలలో పార్టీ ఓటమికి సంబంధించి చర్చను ప్రారంభిస్తూ అందుకు బాధ్యత వహించవలసింది కాంగ్రెసు అధిష్ఠానవర్గం, ఎ. ఐ. సి. సి. సభ్యులు కాదని శ్రీ ఎస్. ఎన్ మిశ్రా అన్నారు

కాంగ్రెసు నాయకులు పంథ వదలి ప్రదర్శకత్వం ఇవ్వలేక పోయారని, ఎ. ఐ. సి. సి. సభ్యులు అధిష్ఠాన వర్గాన్ని గుడ్డిగా అనుకరించారని శ్రీ మిశ్రా అన్నారు.

ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ అవమానం పాలైన తరువాత నాయకులు కన్ను తెరచి ఈ ఓటమికి కారణం ప్రభుత్వమా లేక సంస్థా అనే వృథా వాదవివాదంలో పడ్డారని ఆయన అన్నారు. గాంధి సంప్రదాయాలను అనుగుణంగా ఒక్కనాయకుడు కూడా ఈ అవవాదులను తనపైన వేసుకోడానికి సిద్ధపడలేదని. శ్రీ మిశ్రా అన్నారు. నాయకులు చేసినందల్లా తమ పదవులకు అంటిపెట్టుకుని ఉండడమే నని ఆయనఅన్నారు.

శ్రీ వి. వి. గిరి, శ్రీ జి.ఎల్. నందా, శ్రీ సాదిక్ అలీ



లెఫ్టు కమ్యూనిస్టులలో అతివాదులు వేరే వారి పెటులోపెచ్చునని వార్త.

జాన్సన్‌తో చర్చలకు కోసిగిన్ అంగీకారం

న్యూయార్క్, వాషింగ్టన్‌లకు మధ్యలోవున్న గ్లాస్‌బరోలో శిఖరాగ్ర సమావేశం ఏర్పాటు

వాషింగన్. జూన్ 23—

అమెరికా ప్రెసిడెంట్ జాన్సన్, సోవియెట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్ భారతి కాలమానం ప్రకారం నేటి రాత్రి 8-30 గంటలకు సమావేశం కానున్నట్టు నిన్న రాత్రి ఇక్కడి అధికార పూర్వకంగా ప్రకటించారు.

ఈ సమావేశం న్యూజెర్సీలో గ్లాస్‌బరోలో జరుగుతుంది

తనను కలుసుకోవలసిందని శ్రీ జాన్సన్ పంపిన ఆహ్వానాన్ని సోవియెట్ ప్రధాని శ్రీ కోసిగిన్ అంగీకరించారు.

వీలయినంతవరకు ఉత్తరంగా 15 మైళ్ళలో గ్లాస్‌బరో కలదు.

గాన్సలో స్టేట్ పోలీస్ ఆధీనంలో ఉన్న గృహంలో ఈ సమావేశం ఏర్పాటైంది.

తనతో ప్రెసిడెంట్ జాన్సన్ మాట్లాడిన తర్వాత న్యూజెర్సీ గవర్నర్ రిచర్డ్ హ్యూ ఈ సమావేశానికి తగు ఏర్పాట్లు చేయడానికి సమ్మతించారు.

అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్ న్యూయార్క్‌లో శ్రీ కోసిగిన్‌తో, సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ గ్రోమికోతో జరిపిన చర్చలు శిఖరాగ్ర సమావేశానికి మార్గాన్ని సుగమంచేసినట్లు అమెరికన్ అధికార వర్గాలు తెలియజేశాయి.

శిఖరాగ్ర చర్చలు కేవలం మర్యాద పూర్వకమైనవికావు ఏవయ పరిశీలనాత్మకమైనవి కావలవని ఈ వర్గాలు భావించాయి

అయితే ఏ సమస్యలు చర్చకు రాగలవో తెలియజేయడానికి వారు నిరాకరించారు.

జాన్సన్, కోసిగిన్‌లు కలిసి విందులో పాల్గొంటారని, వారిద్దరి మధ్య ఎంత సేపు చర్చలు జరగనున్నవో ఇంకా తెలియరాలేదని వారు అన్నారు.

శ్రీ కోసిగిన్, అయన బృందం న్యూయార్క్‌నుంచి పశ్చిమంగా సుమారు 85 మైళ్ళలో వున్న గ్లాస్‌బరోకు కారులో వెడతారు.

శ్రీ జాన్సన్ వాషింగ్టన్‌నుంచి హెలికాప్టర్ యాకు విమానంలో వెడతారు.

న్యూయార్క్‌కు, వాషింగ్టన్‌కు మధ్యలో వున్నందున శిఖరాగ్ర సమావేశానికి గ్లాస్‌బరో అర్హమైనదిగా భావించినట్లు తెలుస్తున్నది.

చొగ్లా హర్షం

న్యూయార్క్, జూన్ 23— ప్రెసిడెంట్ జాన్సన్‌కు సోవియెట్ ప్రధాని కోసిగిన్‌కు మధ్య నేడు గ్లాస్‌బరోలో సమావేశం జరగనున్నదన్న ప్రకటన పట్ల భారత విదేశాంగమంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా హర్షం వెలిబుచ్చారు.

ఈ సమావేశం ప్రపంచ శాంతి పరిరక్షణకు దోహదకరం కాగలదన్న ఆశాభావాన్ని శ్రీ చాగ్లా వ్యక్తం చేశారు.

త్రిపురలో అతివాద కమ్యూనిస్టులు

అరాజక చర్యలు కొనసాగిస్తున్నారని ముఖ్యమంత్రి వెల్లడి

కలకత్తా, జూన్ 23— త్రిపురలో అతివాద కమ్యూనిస్టులు ప్రజలను భయపెట్టి అరాజకచర్యలకు వారిని ప్రోత్సహిస్తున్నారని త్రిపుర ముఖ్యమంత్రి శ్రీ శచీంద్ర లాల్‌సింగ్ నేడు తెలిపారు

అగర్తలా నుంచి ఢిల్లీ వెడుతూ ఇక్కడికి వచ్చిన శ్రీ సింగ్ ఈ మధ్య త్రిపుర రాష్ట్రంలో రెండు హత్యలు ముగ్గురిని అపహరించుకొని పోవడాలు జరిగాయని తెలిపారు.

చైనా రిపబ్లిక్ అధ్యక్షుడు ఎవరు?

ఓకింగ్‌కు నేపాల్ ప్రశ్న

కాట్మండూ జూన్ 23— ప్రస్తుతం చైనా అధ్యక్షుడు ఎవరో తెలియజేయు వలసిందిగా నేపాలు పీడేశంగ ఓకు చైనాను కోరింది

చౌత. మ్యాపులకు సంబంధించిన వివాదంతో ఈ సమాచారం అవసరమైనట్టు నేపాలీ తెలియజేసింది

ఈ సంవత్సరం నేపాలీ రాజు మహేంద్ర జన్మ దినోత్సవ సందర్భంగా చైనా అధ్యక్షుడు నుంచి ఎట్టి శుభాకాంక్షలు సందేశం అందక పోవడాన్ని నేపాలు ప్రతిపక్షం చైనా నుంచి ఈ సమాచారాన్ని కోరింది

ప్రధాన చౌ ఎన్ లై నుంచి రాజు మహేంద్రకు శుభాకాంక్షల సందేశం అందింది

ప్రధానితో గుజరాత్ ఎం.పి.ల సమావేశం

న్యూఢిలీ జూన్ 23— వివిధ రాజకీయ పక్షాలకు చెందిన గుజరాత్ ఎం.పి.లు నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలిసి కర్వదాన పాడ్డ్ గుజరాత్‌లో లభించే ఇంధన నూనెపై ధరను విధ్వంసించడం. పెట్రోకెమికల్స్ పరిశ్రమను నిర్మాణాన్ని త్వరితంగా పూర్తి చేయడం, ప్రతి కంట్రోలులో అర్థాన్ని రద్దుచేయడం గురించి చర్చించారు.

ఆహారధాన్యాల వాడకంలో పొదుపు

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సలహా

న్యూఢిలీ జూన్ 23— ఆహార సమస్య చాలా ఇబ్బందిగా నున్నదని గుజరాత్ పార్లమెంటు సభ్యులతో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తెలిపారు. లభించే ఆహార ధాన్యాలను జాతీయ ఎత్తు వినియోగించుకొనాలని, ప్రతి ఒక్కరు ఈ విషయంలో సహకరించాలని ప్రధాని కోరారు

పొదుపుగా ఆహార ధాన్యాలను వాడుకొనాలని, విలయినంతగా ఆహార ధాన్యాల వినియోగాన్ని తగ్గించుకొనాలని సమ సూచించారు. వీరి సమావేశంలో పాల్గొన్న ఆహార మంత్రి జగజీవన్‌రామ్ పప్పుదినుసుల గోధుమ పంజాబ్ నుంచి గుజరాత్‌కు ప్రత్యేక కిందబడి దని తెలిపారు

కేరళ రాష్ట్ర గ్రామీణ కార్మికుల బోనస్ పునర్నిర్మించడానికి ప్రభుత్వం నిర్ణయించినట్టు జూన్ 22వ తేదీన అసెంబ్లీలో మంత్రి శ్రీ కామన్ తెలిపారు.

ఆంధ్ర యూనివర్సిటీ బి. ఎస్‌సి. మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాలు 4వ పేజీలో

సోవియెట్ యూనియన్‌కు పాలల తీవ్ర హెచ్చరిక

ఇండియా ఆంతరిక వ్యవహారాలలో జోక్యం మైత్రీపూరిత చర్యకాదు స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూన్ 23—

కేంద్ర మాజీమంత్రి శ్రీ యస్ కె పాటిల్ ఎ ఐ సి సి సమావేశంలో ప్రసంగిస్తూ ఇండియా ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కల్పించుకోవద్దని సోవియెట్ యూనియన్‌కు హెచ్చరిక చేశారు ఈవిధంగా చేయడం మైత్రీపూరిత చర్యకాదని ఆయన అన్నారు

గత జనరల్ ఎన్నికలలో పార్టీ ఓటమికి గల కారణాలపై జరుగుతున్న చర్చలో పాల్గొంటూ ఈ ఓటమికి అనేక కారణాలున్నాయని పాటిల్ అన్నారు

గత మూడు మాసాలలో ప్రావదా లోను, ఇజ్వెస్టియా లోను కనీసం 20 వ్యాసాలు ఏలానా వ్యక్తి అభివృద్ధి కాముకుడు, ఏలానా వ్యక్తి అభివృద్ధి నిరోధకుడు అనే వ్యాసాలు ప్రచురించబడ్డాయని శ్రీ పాటిల్ అన్నారు

అభివృద్ధి నిరోధకులు జాతిశత్రు తన పేరు, శ్రీ మూర్తిదేశాయ్, శ్రీ సి. బి. గుప్త కొన్ని సందర్భాలలో శ్రీ అతుల్ ఘోష్ పేరు పేర్కొనబడినాయని శ్రీ పాటిల్ చెప్పగా సభలో గొల్లుమని నవ్వులు రాయడమైనాయి

ప్రపంచంలో ని గొప్ప అభివృద్ధి కాముకులు జాతిశత్రు శ్రీ కె. డి. మాలవీయా శ్రీ వి కె. కృష్ణమేనన్ పేరు వున్నాయని శ్రీపాటిల్ అన్నారు. వారంటే తనకు వ్యక్తిగత ద్వేషం ఏమీలేదని ఆయన అన్నారు.

ఈ రెండు వార్తాపత్రికలు ఒకటి కమ్యూనిస్టు పార్టీ ఆధీనంలో వుంది మరొకటి సోవియెట్ ప్రభుత్వ పత్రిక. మనదేశపు రోజువారీ వ్యవహారాలలో జోక్యం కల్పించుకుంటూనా యని శ్రీ పాటిల్ అన్నారు.

ప్రజలు విదేశ జోక్యాన్ని గురించి మాట్లాడుతూనారు అమెరికా సోవియెట్ యూనియన్ నుంచి డబ్బువచ్చిందనీ అంటున్నారు ఎవరికి ఎవరినుంచి డబ్బు లభించిందో తనకు తెలియదని శ్రీ పాటిల్ అన్నారు. కాని అనీతికి సంబంధించి ఈ విధమైన పుకార్లు బయలుదేరితే మనం మాత్రం మౌనం వహించి లేకుండా కూర్చున్నామని అయన అన్నారు.

విదేశ మిత్రులనుంచి డబ్బు వస్తే దానిని బయట పెటవలసి వుంటుందని అయన అన్నారు.

1967 జూన్ 24 శనివారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ విదియ
విదియ: ఉ॥ 7.50 ఉత్తరాషాఢ: రా॥ 10.19
వర్జ్యం: ఉ॥ 6.04 నుండి 7.41 వరకు
" రా॥ 2.28 " 4.07 "

1967 జూన్ 25 ఆదివారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ తదియ
తదియ ఉ॥ 7.35 శ్రవణం: రా॥ 10.46
వర్జ్యం: తె॥ 2.58 నుండి 4.39 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

రాష్ట్రం బడ్జెట్

దేశంలో ఏ రాష్ట్రం ఆరిక పరిస్థితి ఆశావహంగా లేదు. కేంద్రం పరిస్థితి సయితం అంతంత మాత్రంగానే వుంది. అందువల్ల గురువారంనాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను బట్టి ఆంధ్రప్రదేశ్ ఆరిక పరిస్థితి కూడా నిరుత్సాహకరంగా వుందనిపించడంలో ఆశ్చర్యం లేదు.

రెవెన్యూ పద్దు క్రింద ఆదాయాన్ని 171 కోట్ల 66 లక్షలు గాను, వ్యయాన్ని 184 కోట్ల 42 లక్షలుగాను ముఖ్యమంత్రి చూపించారు. అంటే లోటు 12 కోటి 76 లక్షలు. కాని, పెట్టుబడి పద్దును కూడా కలుపుకొని చూస్తే మొత్తం లోటు 16 కోటి 89 లక్షలైంది.

ఈ లోటును భర్తీ చేయడానికి ముఖ్యమంత్రి రెండు చర్యలను గైకొంటున్నారు. ఒకటి స్టాంపు డ్యూటీని పెంచడం; రెండవది భూమి శిస్తును హెచ్చించడం. ఈ రెండు చర్యలవల్ల ఎంత ఆదాయం రాగలదో ఇదమిత్థంగా ప్రకటించకపోయినా, స్టాంపు డ్యూటీ నుంచి అదనంగా ఒక కోటి, భూమి శిస్తు హెచ్చింపునుంచి 15 కోట్లు రాగలదని అంచనా అంటే దాదాపుగా లోటు సంతటిని భర్తీచేసే విధంగా ఈ కొత్త ప్రతిపాదనలు జరిగాయన్న మాట

రాష్ట్రం ఆరికమైన ఇబ్బందులలో వున్న మాట నిజమే ముఖ్యంగా కిదచిన రెండేళ్ళలో భారీ ఎత్తున లోటు సంభవించింది ప్రధానమైన కారణం అనావృష్టివల్ల కలిగిన దుర్భిక్షం ఇది అనేక విధాలుగా రాష్ట్రాన్ని స్తోమతను దెబ్బతీసింది.

ఈ సంగతి నిజమైనప్పటికి కొత్త పన్నులు వేసి లోటును పూడ్చడానికి ప్రస్తుత పరిస్థితులలో యత్నించడం వివేకమా అని ప్రశ్న ఏ వర్గంపై పన్నులు విధించినా చివరకు అది ప్రజలందరిపై పడుతుందనేది అనుభవైక వేద్యమే పన్ను ప్రయోజనంతో నిమిత్తం లేకుండా ధరలు విశృంఖలంగా పెరుగుతాయనేది కూడా మనకు తెలిసిందే.

ధరలు పెరుగుతుంటే జీతాలను పెంచాలని ఒత్తిడి వస్తుంది జీతాలను పెంచగానే ధరలపై ఒత్తిడి బయలుదేరుతుంది. దీనివల్ల మొత్తం సమాజం నష్టపడడమేతప్ప ఏ వర్గానికి లాభించడంలేదు

ధరలు విపరీతంగా పెరిగిపోయినప్పుడు ఉద్యోగులు తమ కరవుభత్యాన్ని పెంచాలని కోరడంలో జేసబబు వున్నదని ఎవ్వరు అనరు. అయినప్పటికి కరవుభత్యాన్ని పెంచడంకంటె మరొక విధంగా సహాయం చేయడానికి యత్నించడం మంచిదికాదా అని ప్రశ్న.

1967—68 వ సంవత్సరంలో కరవుభత్యం పెంపుదలభారం పదిన్నర కోట్ల రూపాయల మేరకు వుండగలదని బడ్జెట్ లో తెలుస్తున్నది. ఇది ఈ ఏడాది పణాళికలో విద్య, మొదలైన పద్దులకింద వెచ్చించదలచిన మొత్తంకంటె హెచ్చు: నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కేటాయించిన దానికంటె ఎక్కువ; పరిశ్రమాభివృద్ధికి ఖర్చుచేసేదానికంటె హెచ్చు. ఇంతింత మొత్తాలను కరవుభత్యాలు మొదలైన వాటికిందే ఖర్చుపెడుతుండగా, ఇక అభివృద్ధికర కార్యక్రమాలకు మిగిలేది ఏపాటి?

ముఖ్యంగా చింతించదగింది— ఈ ఏడాదిలో పణాళికకు లభ్యమయ్యేది 74 కోటి 87 లక్షలు మాత్రమే కడచిన సంవత్సరం ఖర్చు చేసింది 94 కోట్లు. మొత్తం చతుర్థ ప్రణాళికకు 522 కోట్లు ఖర్చు చేయాలనుకున్నప్పుడు ఏడాదికి సగటున నూరుకోట్ల కంటె హెచ్చుగా ఖర్చు చేయవలసి వుంది. అందువల్ల పాత కార్యక్రమాలు, కొత్తవి అన్నీ కలిపి. ఈ ఏడాది నిజానికి నూరుకోట్ల పై చిలుకే కావాలి. కాని, కేంద్రమిస్తానన్న సహాయం 57 కోట్ల 50 లక్షలు మాత్రమే. కనుక ప్రణాళికను 74 కోట్ల 87 లక్షలకే పరిమితం చేయవలసి వచ్చింది.

ఈ మొత్తాన్ని ఖర్చు చేయగలగడం కూడా కేంద్రం వైఖరిపై ఆధారపడివుంది. కడచిన మార్చిలో రాష్ట్రప్రభుత్వపు ఓవర్ డ్రాపుల చెల్లింపు నిమిత్తం 35 కోట్ల 70 లక్షల అడ్‌హాక్ ఋణాన్ని కేంద్రం మంజూరు చేసింది దాన్ని తిరిగి చెల్లించడానికి రాష్ట్రం కోరిన వ్యవధిని కేంద్రం ఇచ్చే పక్షంలోనే ప్రణాళికకు ఇప్పుడు కేటాయించిన కొద్దిమొత్తమైనా లభ్యమవుతుంది. లేకపోతే అది ఇంకా తగ్గిపోతుంది.

ఈ అన్ని కారణాలవల్ల రాష్ట్రం ఆర్థిక పరిస్థితి నిరాశావహంగా వున్నట్టు చెప్పవలసి వస్తుంది. పరిపాలనలో పొదుపుద్వారా, ఇంతకంటె ముఖ్యంగా ప్రస్తుతపు పన్నుల నుంచి వసూళ్ళు పూర్తిగా, బకాయిలు లేకుండా చేయగలగడంద్వారా ప్రభుత్వం తన ఆదాయ పరిస్థితిని మెరుగుచేసుకోవాలి ఉద్యోగుల జీతభత్యాల సమస్య నిరంతరం వుండేదే దానికి దీర్ఘకాలిక చర్యలను అమలుచేయడంద్వారా పరిష్కరించాలితప్ప తాత్కాలికోపశమనాల వల్ల ఎవరికీ లాభం లేదు

ఆత్యయిక పరిస్థితి

దీర్ఘకాలం అసాధారణ పరిస్థితులలో వుండడం ఏ దేశానికి శ్రేయస్కరం కాదు. ఆత్యయిక పరిస్థితిని ప్రకటించడంవల్ల ప్రభుత్వానికి కొన్ని విశేషాధికారాలు సంక్రమిస్తాయి వీటిని పొయిన పొడుగున, అనంతంగా వినియోగించడంవల్ల ప్రజాస్వామ్యం ఆ మేరకు కుంచితమైపోతుంది.

ఈ కారణంచేతనే ప్రతిపక్షాలు చేస్తున్న ఆందోళనను గుర్తించి కేంద్రప్రభుత్వం రేపు జులై ఒకటవ తేదీ నుంచి ఆత్యయిక పరిస్థితిని కొన్ని సరిహద్దు ప్రాంతాలలో తప్ప మిగతా దేశంలో రద్దు చేయగలనని కొంత కాలం క్రిందట ప్రకటించింది.

అయితే, మొన్న హోంమంత్రి పార్లమెంటులో ప్రకటన చేస్తూ ఆత్యయిక పరిస్థితి మరికొంత కాలం కొనసాగుతుందని తెలియజేశారు దేశ భద్రత, రక్షణ దృష్ట్యా ఇది అవసరమని కూడా ఆయన చెప్పారు.

ప్రతిపక్షాలవారికి ఇది అసంతృప్తి కలిగించవచ్చునుగాని, ఇందులో తప్పు పట్టవలసిన దేమీలేదు 1962 లో చైనా దురాక్రమణ సందర్భంలో ఆత్యయిక పరిస్థితిని ప్రకటించడం జరిగింది యుద్ధవిరమణ జరిగిన తర్వాతకూడా చాలకాలంవరకు రెండుదేశాలమధ్య ఉద్రిక్తత కొనసాగింది. తర్వాత నెమ్మదిగా పరిస్థితులు చల్లబడ్డాయి.

కనుక. ఏవో కొన్ని ప్రాంతాలలోతప్ప మిగతా దేశంలో ఆత్యయిక పరిస్థితి కొనసాగింపు అనవసరమనే అభిప్రాయం కలిగినమాట నిజమే కొన్ని సందర్భాలలో ఆత్యయిక పరిస్థితి అధికారాలు దుర్వినియోగమైనట్టు రుజువు కావడం కూడా ఈ అభిప్రాయానికి దోహదమైంది

కాని తీరా ఆత్యయిక పరిస్థితిని రద్దు చేయవలసివచ్చేసరికి ఈనాటి స్థితి వేరుగా వుంది మిజోలి విద్రోహం తీవ్రమైంది నాగభూమి, మణిపూర్ ప్రాంతాలలోకూడా పరిస్థితి ఉద్రిక్తత ఏమీ తగ్గలేదు ఇది అటుంచి చైనా వైఖరికూడా అనుమానాస్పదంగా వుంది. పనితో దౌత్యవ్యవహారాలను సక్రమంగా నడవనివ్వకుండా, ఉన్నట్టుండి ఉద్రిక్తతను సృష్టించింది, దీని పర్యవసానం ఏమవుతుందో?

ఇలావుండగా, పశ్చిమ బెంగాల్‌లో సరిహద్దులకు సమీపంలో వున్న నక్సల్‌బారీ ప్రాంతంలో దాదాపుగా అరాజక పరిస్థితు లేర్పడాయి. వీటిని రాష్ట్రప్రభుత్వం ఎంత వరకు అదుపు చేయగలదో అనుమానం కమ్యూనిస్టు అతివాదులలో అతివాదులైనవారు పిడోహానికి దిగనున్నారా అని సందేహం కలిగించే విధంగా నక్సల్‌బారీ ఉదంతం సడిచింది.

ఇవన్నీ చూస్తూ కూడా ప్రస్తుతం ఆత్యయిక పరిస్థితిని రద్దుచేయడం తగునా అని ప్రశ్నించవలసి వస్తున్నది.

శ్రీ దావన్ చెప్పినదాని ఐటి సరిహద్దు ప్రాంతాలలో అవసరమేమో తప్ప, మిగతా దేశంలో ఆత్యయిక పరిస్థితి అధికారాలను ఉపయోగించరాదని వివిధ రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రం సలహా ఇచ్చినట్టు తెలుస్తున్నది ఈ సలహాను ప్రభుత్వాలు సక్రమంగా పాటిస్తే ప్రతిపక్షాలు నామమాత్రంగా ఆత్యయిక పరిస్థితి కొనసాగింపుకు అసంతృప్తి పడవలసిన అవసరం లేదు.

హజారి నివేదిక — సోషలిస్టు సమాజ నిర్మాణంలో మరొక మెట్టు

దేశ శ్రేయస్సును కోరే వారందరు హజారి నివేదిక ప్రచురణను హర్షించారు. మన ఆర్థిక జీవితానికి సంబంధించిన పెక్కు ముఖ్య విషయాలను ఈ నివేదిక బయటపెట్టింది. దేశంలో గుత్తాధిపత్యం పెరుగుతున్నమాట నిజం. మన దేశంలో సంపద కొద్దిమంది చేతులలో కేంద్రీకరించబడి వుందని, మన ఆర్థిక వ్యవస్థలో గుత్తాధిపత్యం పెరిగిపోతున్నదని మహలనొబిస్ కమిటీ, గుత్తాధిపత్యాల నిరోధక సంఘం తమ నివేదికలో పేర్కొన్నాయి అయితే ధనికులు మరింత ధనికులు కావడానికి అవకాశమిస్తున్న పద్ధతుల జోలికి సహజంగానే ఈ కమిటీలు పోలేదు. ఎంపిక లేకుండా లైసెన్సు రద్దుచేయడం వల్ల కలవారు మరింతకలవారు కావడానికి అవకాశం ఏర్పడింది.

గుత్తాధిపత్యాల సంఘం నివేదికను పరిశీలించిన తరువాతనే లైసెన్సుల విధానాన్ని గురించి దర్యాప్తు చేయడానికి హజారి కమిషన్ నియమించబడింది. ఆర్థికాధికార కేంద్రీకరణకు ప్రభుత్వం అనుసరిస్తున్న లైసెన్సింగ్ విధానమే కారణమని ఈ కమిషన్ అమూల్యమైనతన నివేదికలోని తొమ్మిదవ పేజీలో పేర్కొన్నది. ప్రభుత్వం అనుసరిస్తున్న లైసెన్సింగ్ విధానం లోపభూయిష్టమైనదనీ లైసెన్సులను రద్దుచేసి, స్వేచ్ఛావ్యాపారం జరగడానికి ప్రవేశపెట్టాలని కూడా కొందరు ప్రతివాదించారు. అయితే, ఈ అభిప్రాయాన్ని సహజంగానే ప్లానింగ్ కమిషన్ ఆమోదించలేదు లైసెన్సింగ్ విధానం అసలు ఎందుకోసమైతే ఏర్పడిందో ఆ ప్రయోజనాన్ని సాధించక పోయినంత మాత్రాన అది తప్పుడు విధాన మవడం పొరపాటు. గుత్తాధిపత్యాలను ఎదుర్కొని కేంద్రీకరణకుదారితీసిన లైసెన్సింగ్ విధానాలలోని లోపాలను రూపుమాపడం అవసరమని ప్లానింగ్ కమిషన్ అభిప్రాయపడింది. ఈ దృష్టితోనే హజారికమిషన్‌ను కేంద్రప్రభుత్వం నియమించింది ఆయన నివేదికలో అనేక అమూల్య విషయాలను బయటపెట్టారని స్పష్టమవుతుంది

ప్రభుత్వం, ప్రజలు కొన్ని విధానాలను ఆదర్శాలను అనుసరించి దలచినందున లైసెన్సుల కంట్రోల్సు అవసరమైనాయి. మన రాజ్యాంగం పొందలకు కొన్ని ప్రాథమిక స్వత్వాలను ప్రసాదించింది. వ్యాపారవ్యాపారాన్ని చేసేవారికి ఈ హక్కులద్వారా వర్తించవస్తుంటాయి ఈ హక్కులనుమన్నించి కోర్టు, హైకోర్టు అమలవరుస్తున్నాయి. అయితే, రాజ్యాంగంలో కొన్ని ఆదేశ సూత్రాలున్నాయి. ఈ సూత్రాలను రిట్ ద్వారా ఏ కోర్టు అమలు పరచలేదు. ఈ సూత్రాలను పార్లమెంటు, ప్రభుత్వం

శ్రీ
అర్జున్ అరోరా
ఎమ్. పి

అమలుజరిపి తీరాలి. వాటిని ప్రభుత్వం ఉపేక్షించిన సందర్భాలనేకం. అయితే ప్రభుత్వం ఒక ఆదేశాత్మక సూత్రాన్ని మాత్రం మనస్సులో పెట్టుకున్నది.

రాజ్యాంగంలోని 39వ సూత్రం బి. సి క్లాజులు ఈ విధంగా పేర్కొంటున్నాయి:

"సమాజంలోని భౌతిక వనరులు అందరికీ సమంగా ఎంపకం అయ్యేటట్టు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఆర్థిక వ్యవస్థ నిర్వహణ పరిధంగా సంపద కొద్దిమంది చేతులలో కేంద్రీకరించబడి, సమష్టి శ్రేయస్సుకు హానికరంగా పరిణమించరాదు."

ఇప్పటి లైసెన్సింగ్ ధానికి అవకాశమిచ్చిన 1956 నాటి పారిశ్రామిక విధాన తీర్మానానికి ఈ ఆదేశసూత్రమే ప్రాతిపదిక కాగా, ఈ లైసెన్సింగ్ విధానం ఎంతవరకు జయప్రదమైనదనే విషయాన్ని రాజ్యాంగంలోని ఆదేశాత్మక సూత్రాలు పారిశ్రామిక విధాన తీర్మానాలద్వారా పరిశీలించాలి.

ఈ లైసెన్సింగ్ విధానంవల్ల డాక్టర్ హజారికి ఎంత అసంతృప్తి కలిగిందంటే, అసలు ఆ పద్ధతినే రద్దు చేయాలని ఆయన సూచించారు. అయితే, ఇది ఆయన పరిశీలనాంశాలలో లేదు, లైసెన్సింగ్ విధానంలో ఏయే మార్పులు ఎలాచేయాలో సూచించడం వరకే ఆయన బాధ్యత. ఈ విషయాన్ని మాత్రం ఆయన పూర్తిగా పరిశీలించారు.

పారిశ్రామికాభివృద్ధి పట్టంలో నిర్దేశించబడిన రీతిగానే లైసెన్సింగ్ విధానం లక్ష్యాలు కూడా పరిశీలించబడాయి ప్రయివేటు రంగంలో పరిశ్రమలు స్థాపన సమష్టి శ్రేయస్సుకు భంగకరంగా పరిణమించకుండా చూడడానికి, కుటీర పరిశ్రమల అభివృద్ధికి అది హానికరంగా తయారుకాకుండా చూడడానికి, పరిశ్రమలను ఎక్కడ పెట్టాలి, ఎంతవరకు విస్తరించాలి అనే విషయాలపై ప్రభుత్వానికి అదుపు వుండాలని ఈ చట్టం పేర్కొంటున్నది. పరిశ్రమలను విశేషీకరించి, ప్రణాళికా బద్ధమైన అభివృద్ధిని సాధించడానికే లైసెన్సింగ్ విధానం వుద్దేశించబడింది.

నిపుణునికి నిర్వచనం

డాక్టర్ హజారి నివేదికపై ప్రభుత్వం విడ్డూలను ప్రకటించలేదు ఈ నివేదికను నిపుణుల సంఘంచే పరిశీలింపజేస్తానని మాత్రం ప్రభుత్వం వాగ్దానం చేసింది. అంటే ఈ నిపుణుల సంఘం పైననే అంతా ఆధారపడి వుందన్నమాట. ఈ నిపుణులు కేవలం అనధికారులుగా వుంటారని మాత్రమే పార్లమెంటులో మంత్రి చెప్పారు. అంటే ఆయన తన యిష్టవచ్చినవారిని నియమించడానికి ఇందువల్ల అవకాశం కలుగుతుంది. నిపుణులంటే నిర్వచనం చెప్పడం చాలాకష్టం. నిపుణులంటే మన ఇంటికి నూరుమైళ్ళ దూరంలో వున్నవారు అర్థం, ఈ నిపుణులు ఎలాంటి రాజకీయమైన ఒత్తిడులకు లొంగనివారై వుండడం అవసరం.

శ్రీ హజారి సమర్పించిన నివేదిక తాత్కాలికమైనది, తుది నివేదికలో మరికొన్ని ముఖ్య విషయాలు బయటపడవచ్చు.

దేశంలో పారిశ్రామిక గుత్తాధిపత్యంలో బిర్లాలు మొదటివారో, రెండవవారో అయివుంటారు, ఈ లైసెన్సింగ్ విధానాన్ని ఒక్క బిర్లాలే దుర్వినియోగం చేస్తున్నారనుకోవడం పొరపాటు. అలా చేస్తున్నవారు, చాలమంది వున్నారు. అందువల్ల, తుది నివేదిక అంటే అలాంటివారికి భయం వుండవచ్చు వారు శ్రీ హజారి తన తుది నివేదికను సమర్పించకుండా చేయవచ్చు. అయితే, హజారి తన పనిని పూర్తిచేయకుండా ప్లానింగ్ కమిషన్ గాని, ప్రభుత్వంగాని అవరోధాలు కల్పిస్తున్నట్టు ఇంతవరకు సూచనలులేవు. తుది నివేదికను శ్రీ హజారి సమర్పించేటట్టు చూడ్డమే ఇప్పుడు అందరి కర్తవ్యం.

నిజాం సంపద: లోకసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, జూన్ 23— ఒకప్పుడు ప్రపంచంలోనే పెద్ద సంపన్నుడుగా పరిగణించబడిన వ్యక్తియ నిజాం సంపద సంబంధించిన పెక్కు ప్రశ్న లిన్న లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తలెత్తింది, అయితే దానికి సరిపడ్డ సమాధానం మాత్రం లభించలేదు.

ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్ ఈ విషయానికి సంబంధించి ఒక ప్రశ్నకు సమాధానంగా 1957-58 నిజాం నుంచి వచ్చిన సంపద ఎన్ని ఆయన అన్నవి 3 29 26 912 రూపాయలుగా తెల్పుతున్నదని చెప్పారు. తరువాత ఆయన అని కొంత అంచనాలకి రాలేదనే ఉద్దేశ్యంతో మళ్ళీ వేసిన అంచనాలు ఆయన అన్నవి 10.05.76.365 రూపాయల మేరకు మించిందాయని మంత్రి సమాధానం చెప్పారు.

దానిపై శ్రీ ఎస్. ఎం బెనర్జీ, ఇంతకేడా రావడానికిగల కారణమేమిటని ప్రశ్నించగా వ్యక్తియ నిజాం కొన్ని ట్రస్టులను నెలకొల్పారని, వాటి క్రింద ఉన్న ఆస్తులను తన సొంత ఆస్తులుగా పరిగణించడానికి వీలులేదని ఆయన వారించారని శ్రీ పంత్ చెప్పారు.

కాని పలువురు సభ్యులు ఈ అంచనాలను నవాలీ చేశారు.

వ్యక్తియనిజాం సంపదపన్నులెక్కకట్టేటప్పుడు ఆయన ప్రభువ్వన్న నిధులను పరిగణనలోకి తీసుకున్నారా అని శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రశ్నించారు.

ఉప ప్రధానమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ తొలుత కల్పించుకొని గౌరవ సభ్యులు ఆ ప్రభువ్వన్ని సంపదనుగురించి అడుగుతే తాను హర్షించ గలనని అన్నారు.

శ్రీ సి. ఆర్. కృష్ణ మాట్లాడుతూ వ్యక్తియ నిజాం తన సంపదకు సంబంధించి ఇచ్చిన అంచనాలేమిటనే ప్రభుత్వం అవసరమైన పక్షం ప్రత్యేకమైన ఏజెన్సీ ద్వారానైనా వివరాలన్నిటినీ సేకరించాలని అన్నారు.

హైదరాబాద్‌స్టేట్ ఇండియాలో విలీనం చేయబడినప్పుడు సంపద ఎన్ని లేదని శ్రీ పంత్ చెప్పారు.

నిజాం ఎంతోమంది ప్రజల అయిన సంపదను, అభివృద్ధిని గురించి ప్రభుత్వం అంచనా వేసిందా అనే ప్రశ్నకు "అలాటిదేమీలేదు" శ్రీ పంత్ అన్నారు. ఇప్పటివరకు అభివృద్ధి దేశాన్నుంచి దొంగతనంగా తరలించ బడలేదని ఆయన అన్నారు.

నిజాం సంపదనుగురించి ప్రభుత్వం అంచనాలను వివరాలు చేస్తూ ఇంకా పలు ప్రశ్నలడగా స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి దీనిపై ఒక అరగంట సమయం కేటాయించడానికి అంగీకరించారు.

పెరుగుతున్న యుద్ధంలో 180 గెరిల్లాల మృతి

లాంగ్‌ఆన్ రాష్ట్రంలో జరిగిన సంకుల సమరంలో వియత్కాంగ్‌లకు గట్టిదెబ్బ

సైగాన్, జూన్ 23—

వియత్నాంలో కొనసాగుతున్న పోరాటంలో 180 మంది వియత్కాంగ్‌లు నిహతులైనారని, అర్థరు అమెరికన్ సైనికులు చనిపోగా 22 మంది గాయపడినారని, అమెరికా సైనిక కార్యాలయం ప్రకటించింది

ఇది గడచిన ఇరువదినాలు గంటలకు సంబంధించిన యుద్ధ పరిస్థితి.

సైగాన్‌కు దక్షిణంగా పదిహేడు మైళ్ళ దూరంలోగల లాంగ్‌ఆన్ రాష్ట్రంలో గడచిపోయిన వారం సాగిన తీవ్ర పోరాటంలో మొత్తం 250 మంది వియత్కాంగ్‌లు 43 మంది అమెరికన్లు చనిపోయారని, మరొక 143 మంది అమెరికన్లు గాయపడినారని తెలుస్తున్నది.

లాంగ్‌ఆన్ రాష్ట్రంలో సాగిన పోరాటంలో వియత్‌కాంగ్ గెరిల్లాలకు వ్యతిరేకంగా అమెరికన్ విశేషం చేయబడినట్టు.

నిన్న వియత్‌కాంగ్ నిర్దేశిత గంటన్నర సేపు జరిగిన పోరాటంలో అమెరికా సైనికులు విమానదళ సహాయంతో ఎటి నిష్టాలు లేకుండా 51 మంది వియత్కాంగ్‌లు చంపివేశారు.

నిన్న ఉత్తరమధ్యభాగం మీద అమెరికా బాంబర్ విమానాలలో 133 దాడులను చేశాయి

గూఢచారి విమానానికి

ప్రమాదం

అమెరికా గూఢచార జెట్ విమానం సైగాన్‌కు నాలుగుమైళ్ళ దూరంలో గతరాత్రి సూపర్ కాన్‌స్టెలేషన్ విమానంతో ఢీకొని కూలిపోయింది. ఈ విమానంలోని ఇద్దరు పైలట్లు సురక్షితంగా క్రిందికి దిగగలిగారు, సూపర్ కాన్‌స్టెలేషన్ విమానంలోని ఏడుగురు సిబ్బంది పరిస్థితి ఇంకా తెలియరాలేదు.

మెకాంగ్ డెల్టా ప్రాంతంలో

ఎంపుల సమరం

మెకాంగ్ డెల్టా ప్రాంతంలో జరిగిన పోరాటంలో 241 మంది వియత్కాంగ్‌లు చనిపోయారని అమెరికా పైపు ముప్పదిరెండు మంది చనిపోవడం 128 మంది గాయపడడం జరిగాయని అమెరికా సైనిక ప్రతినిధి తెలిపారు.

నిన్న ఈ ప్రాంతంలో చెదురుమదురుగా పోరాటం సాగింది. గడోరిన్ వద్ద వున్న కంపెనీ కేంద్రంపై నిన్న ఉత్తరదిశనుంచి సైనికులు కాల్పులను జరిపారు. ఈ సంఘర్షణలో ఇద్దరు అమెరికన్లు చనిపోయారు. ఎనిమిది మంది గాయపడినారు.

కంబోడియా సరిహద్దు వద్దవున్న వామోంటిన్ గ్రామంపై వియత్కాంగ్‌లు దాడిచేసి ఐదుగురు పౌరులను చంపారు. ముప్పదిమందిని గాయపరిచారు.

సైగాన్‌కు 325 మైళ్ళ దూరంలో కలమ్ సంగుంపు సామగ్రి కేంద్రంలో ప్రేలుడు సంభవించి 24 మంది అమెరికన్లు గాయపడినారు.

జులైనెల గడువు స్థితి

ఆస్ట్రేలియా నుంచి

అహార ధాన్యాల

రవాణాకు ఆలోచన

న్యూఢిల్లీ జూన్ 23— జులై మొదటి వారంలో ఆస్ట్రేలియా అహార ధాన్యాలను తీసుకు వచ్చేందుకు ఆస్ట్రేలియా రేవులలో ఇతర దేశాలకు చెందినవారు అహార ధాన్యాలతో నిండుగావున్న నౌకలను భారతదేశానికి మళ్ళించే విషయాన్ని భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు అమెరికా సైనిక ప్రతినిధి తెలిపారు.

కరాచీలోని భారత హైకమిషనర్ త్వరలో ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, జూన్ 23— పాకిస్తాన్‌లోని భారత హైకమిషనర్ శ్రీ ఎస్. వేణుగోపాలాచారి ప్రభుత్వం తో సంప్రతింపులు జరపడానికి ఇక్కడికి వస్తున్నారు.

మే అరవ తేదీన శ్రీ జాన్ జ్రా పీ సలేకు పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ షిర్జాదా సమాధానాన్ని ఆయన అనంతరం తీసుకొని రావచ్చునని అనుకొంటున్నారు.

ముందుగా ఎటి మరియు లేకుండా కాశ్మీరితోసహా అన్ని సమస్యలను గురించి పాకిస్తాన్‌తో చర్చించడానికి ఇండియా సుముఖతను తెలియజేస్తూ లోగడ శ్రీ షిర్జాదాకు శ్రీ చాగ్లా ఒక లేఖ వ్రాశారు.

ఈ చర్చలు రెండు దేశాలమధ్య విమాన సర్వీసు, టెలికమ్యూనికేషన్ సంబంధాల పునఃప్రారంభానికు చూడడమే పరిమితమై వుండాలని పాకిస్తాన్ లోగడ సూచించింది.

ఎరువుల ఫ్యాక్టరీల స్థాపనలో విదేశ సంస్థలకు రాయితీలు

ప్రభుత్వం కొత్తగా ఇవ్వరాదని

లోకసభలో సభ్యుల డిమాండ్

న్యూఢిల్లీ, జూన్ 23— దేశంలో ఎరువుల ఫ్యాక్టరీలను స్థాపించే నిమిత్తం విదేశ పెట్టుబడిదారులకు ఇక మీద కొత్తగా రాయితీలు యివ్వరాదని పిన్న తరగతిలో పెక్కుమంది సభ్యులు ప్రభుత్వం నుంచి హామీని కోరారు.

కొత్త రాయితీలకోసం విజ్ఞప్తి ఏదీ లేదని పెట్రోలియం రసాయనికాల మంత్రి శ్రీ అశోక్ మెహతా తెలియజేశారు.

శ్రీ ఎస్. ఎం బెనర్జీ ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ మెహతా నూనె, అమోనియా పెట్రోలు రసాయనికాల కంపనీలకు వారి ప్రభుత్వం ఇచ్చిన రాయితీలు తిరస్కరించబడినవి కనుక తిరుగుతున్నదని క్రిస్టియన్ సైన్స్ మానిటర్‌లో వచ్చిన వార్తను ప్రభుత్వం ఖండించిందని చెప్పారు.

అలాటి వార్త నిజమా, కాదా అనే విషయం చెప్పడం సాధ్యంకాదని ఆయన అన్నారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ మెహతా ఎరువుల ఫ్యాక్టరీల ఎగుమతుల విషయంలో నున్న ఆ మొత్తం విధానం మరియు అమలుతీరుదనే దానికి హామీ నివ్వడానికి తిరస్కరించారు.

అరబ్ దేశాలకు అమెరికా సహాయం

కోత విధించాలని కాంగ్రెసు

ఉపసంఘం సూచన

వాషింగ్టన్ జూన్ 2 అమెరికాతో సౌహార్దసంబంధాలను తెగతెంపులు చేసుకొన్న అరబ్ దేశాలకు సహాయంలో కోత విధించాలని అమెరికా కాంగ్రెసు ఉపసంఘం సూచించింది.

ఏడేళ్ళ సహాయం కిందట అరబ్ దేశాలకు 821 కోట్ల డాలర్లను కేటాయించారు. అయితే ఇందులో అరబ్ దేశాలకు కేటాయించిన కోటి డాలర్లను నిలిపివేయడానికి ప్రెసిడెంట్ అధికార మివ్వాలని అమెరికా కాంగ్రెసు విదేశ వ్యవహారాల సంఘం సూచించింది.

ఇజ్రాయెల్‌కు అమెరికా సహాయాన్ని పెంచడమూ కూడా ఒకనిబంధనను ఇందులో చేర్చారు.

ఈజిప్టుకు సోవియెట్ విమానాలరాక ప్రారంభం

ఇజ్రాయెల్ మాజీ రక్షణమంత్రి వెల్లడి

సినాయ్ యుద్ధరంగంలో ఒక్క కయిరోకే 1500 కోట్ల మేరకు ఆయుధాల నష్టం

టెల్ అవీవ్, జూన్ 23—

సినాయ్ ఎడారిలో ఈ నెల ప్రారంభంలో ఈజిప్టు కోల్పోయిన ఆయుధాలను భర్తీచేయడానికి సోవియెట్ యూనియన్ కొత్త విమానాలను, టాంకులను కయిరోకు పంపడం ప్రారంభించిందని ఇజ్రాయెలీ మాజీ రక్షణమంత్రి శ్రీ షిమాన్ పెరెస్ నిన్న ఇక్కడ అన్నారు

ఈ యుద్ధంలో ఈజిప్టు ఒక్కటే 1500 కోట్ల రూపాయల (రెండు బిలియన్ డాలర్ల) విలువగల ఆయుధ సామగ్రిని కోల్పోయినట్టు తాను అంచనా వేస్తున్నా నని శ్రీ పెరెస్ చెప్పారు.

అరబ్బులకు ఆయుధాలు సరఫరా చేయడానికి సోవియెట్ యూనియన్ ఎటి నిర్ణయించాలు విధించలేదు అందువల్ల సిరియా అనియాలో సైనికబలాన్ని నిలుపుకోవలసి వస్తుందని అయితే ఈజిప్టు దేశాలు కూడా ఇజ్రాయెలుకు ఆయుధాలు సరఫరా చేయడంలో నిర్బంధాలు విధించరని తాను ఆశిస్తున్నట్టు అయన చెప్పారు.

ఎకిప్టు అనియాలో ముందుగా ఇజ్రాయెల్ అన్యాక్రాంతాలను సమర్థించుకోలేదని అయన అన్నారు

నాసర్ - పడ్‌గోర్నీ చర్చలు

సోవియెట్ ప్రెసిడెంట్ పడ్‌గోర్నీ ప్రెసిడెంట్ నాసర్‌మధ్య కయిరోలో మొన్నటి రాత్రి జరిగిన ఇష్టాగోష్ఠి సంప్రతింపులు ముఖ్యంగా ఇజ్రాయెల్ ఆక్రమించుకొన్న అరబ్ భూభాగాల నుంచి దానిని ఖాళీ చేయించడానికి సంబంధించి జరిగాయి ఈ సమయంలో రెండోసారి అయినప్పటికీ ఈ ప్రయత్నాలు విఫలమైతే తీసుకోవలసిన సైనిక చర్యలను గురించి ఈ చర్చలు కేంద్రీకరించబడినట్టు పిటిఐ. ప్రతినిధి శ్రీ లాసన్ తెలియజేస్తున్నారు.

ప్రస్తుతం కయిరోలో వున్న సోవియెట్ సర్వసైన్యాధ్యక్షుడు మార్షల్ యిం. జఖరోవ్ కూడా ఈ చర్చలలో పాల్గొన్నారు.

ఇజ్రాయెల్ ఆక్రమించిన భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి అవసరమయ్యే సైనిక సహాయాన్ని అందజేయడానికి సోవియెట్ యూనియన్ కృతనిశ్చయంతో వున్నట్టు ప్రెసిడెంట్ పడ్‌గోర్నీ నాసర్‌కు తెలియజేసినట్టు అభిజ్ఞవర్గాలనుంచి అందుతున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది.

అయితే ఈజిప్టు కోల్పోయిన ఆయుధాలను భర్తీచేయడానికి సోవియెట్ యూనియన్ కొత్త విమానాలను, టాంకులను కయిరోకు పంపడం ప్రారంభించిందని ఇజ్రాయెలీ మాజీ రక్షణమంత్రి శ్రీ షిమాన్ పెరెస్ నిన్న ఇక్కడ అన్నారు

ఈ యుద్ధంలో ఈజిప్టు ఒక్కటే 1500 కోట్ల రూపాయల (రెండు బిలియన్ డాలర్ల) విలువగల ఆయుధ సామగ్రిని కోల్పోయినట్టు తాను అంచనా వేస్తున్నా నని శ్రీ పెరెస్ చెప్పారు.

అరబ్బులకు ఆయుధాలు సరఫరా చేయడానిక

"శాంతి, భద్రతల పరిరక్షణకు సమర్థమైన చర్యలు గైకొనాలి"

"ఘెరావ్"లను ఖండిస్తూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు కాంగ్రెసు వర్కింగ్ కమిటీ విజ్ఞప్తి

నేడు పారంభం కానున్న ఎ. ఐ. సి. సి. సమావేశానికి అధికార తీర్మానం

న్యూఢిల్లీ, జూన్ 22—

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నేడు ఘెరావ్‌లను ఖండిస్తూ ఒక అధికార తీర్మానాన్ని రూపొందించింది. దేశంలో శాంతి భద్రతలను కాపాడడానికి సమర్థమైన చర్యలను గైకొనవలసిందిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తీర్మానం విజ్ఞప్తి చేసింది.

ఈ తీర్మానాన్ని రేపు ఇక్కడ పారంభం కానున్న ఎ.ఐ.సి.సి సమావేశంలో ప్రవేశపెడతారు.

దేశంలో పెక్కు ఘెరావ్‌లు అశాంతిని రెచ్చగొట్టడానికి ఉద్దేశించినట్లు కానవస్తున్నదని ఆ తీర్మానంలో వర్కింగ్ కమిటీ పేర్కొన్నది.

అంతర్జాతీయ పరిస్థితిపై తీర్మానం

పశ్చిమ ఆసియా సమస్య పాకిస్తాన్, చైనాలతో ఇండియా సంబంధాలు అణ్వస్త్రాల వ్యాప్తి విరోధం, చైనా హైడ్రోజన్ బాంబు వంటివి సమ్యులపై ప్రభుత్వ విధానాలను స్థూలంగా సమర్థిస్తూ అంతర్జాతీయ పరిస్థితిపై కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఒక తీర్మానాన్ని రూపొందించింది.

ఈ తీర్మానం ముసాయిదాను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి రూపొందించారు.

ఎ. ఐ. సి. సి. సమావేశంలో ప్రవేశపెట్టడానికి ముందు వర్కింగ్ కమిటీ దర్పల స్థిష్ట్యా దీనికి తుదిరూపు నివ్వవలసి వుంటుంది.

అంతర్జాతీయ పరిస్థితి తీర్మానానికి తుది మెరుగులు దిద్దవలసివున్నందువల్ల దానిని ఈ రాత్రి విడుదల చేయడంలేదని వర్కింగ్ కమిటీ ప్రతినిధి తెలియజేశారు.

ఆ స్కెచ్‌లో ఒప్పందం తర్వాత జరిగిన సంఘటనలతోసహా ఇండో-పాకిస్తాన్ వ్యవహారాలను గురించి ఈ తీర్మానంలో ప్రస్తావిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

అంతర్జాతీయ సమస్యలపట్ల ప్రభుత్వ విధానాలను ఈతీర్మానం పూర్తిగా బలపరచిందని అనుకొంటున్నారు. ఈ సమస్యలపై పార్లమెంటులో ప్రభుత్వం ఈవరకే సమగ్రమైన ప్రకటనలు చేసింది.

అంతర్జాతీయ పరిస్థితిపై తీర్మానాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి రూపొందించగా, దేశీయపై తీర్మానాన్ని హోం మంత్రి శ్రీ చవాన్, శ్రీ జి ఎల్. నందా, ప్రధాన కార్యదర్శి శ్రీ పి. డి. ఆలీలు రూపొందించినట్లు తెలుస్తున్నది.

ఆరబ్‌లకు సోవియెట్ ఆయుధాలు

యుద్ధంలో కలిగిన నష్టాన్ని ఉచితంగా భర్తీచేయడానికి సమ్మతి

మాస్కో, జూన్ 22 — అరబ్ సైన్యాన్ని పశ్చిమ ఆసియా యుద్ధానికి పూర్వం వున్న స్థితికి తీసుకురావడానికి రష్యా అంగీకరించినట్లు తెలుస్తున్నది. దీనికి అయ్యే వ్యయం మొత్తం రష్యాయే భరిస్తుంది.

సోవియెట్, తూర్పు యూరప్ రాజ్యాల నుంచి త్వరలో కయిరోకు ఆయుధాల రాక ప్రారంభం కాగలదని తెలుస్తున్నది. ఈ ఆయుధాలకు అరబ్‌లు డబ్బుచెల్లించవలసిన పని లేదు.

మధ్యప్రాచ్యానికి ఆయుధాలు అందజేయడంపై ఇక్కడ ఎటి ప్రకటన చేయబడలేదు. యుద్ధం కొనసాగుతున్న సమయంలో అరబ్‌లకు దాదాపు తిప్పికొట్టడానికి సోవియెట్ యూనియన్, తూర్పు యూరప్ కమ్యూనిస్టు రాజ్యాలు అవసరమైన ఆయుధ సహాయాన్ని చేయడానికి సన్నద్ధతను వెలిబుచ్చాయి.

మధ్య ప్రాచ్యానికి ఆయుధాల సరఫరాపై నిర్బంధం విధించాలని ప్రెసిడెంట్ జాన్సన్ సోమవారం చేసిన విజ్ఞప్తికి సోవియెట్ వ్యాఖ్యానాలు విముఖతను చూపాయి.

ఈ వారాంతంలో అల్జీరియా ఏదేశాంగ మంత్రి శ్రీ అబ్దుల్ అజీజ్ బౌటెఫ్లికా కువైట్‌లో జరిగిన అరబ్ విదేశాంగ మంత్రుల సమావేశంలో మాట్లాడుతూ అరబ్ - ఇజ్రాయెలీ యుద్ధంలో అరబ్బులు కోల్పోయిన ఆయుధాలను భర్తీ చేయడానికి సోవియెట్ యూనియన్ అంగీకరించినట్లు చెప్పారు

నాయక్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం ఓటమి

బొంబాయి, జూన్ 22— శ్రీ వి. పి. నాయక్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని మహారాష్ట్ర లెజిస్లేటివ్ అసెంబ్లీ నేడు తోసిపుచ్చింది.

అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా 48 ఓట్లు రాగా వ్యతిరేకంగా 135 ఓట్లు వచ్చినవి.

జేబుదొంగ

న్యూఢిల్లీ, జూన్ 22 — ఉపప్రధాని, ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయి నేడు రాజ్యసభలో తాను "జేబుదొంగ" నని అంగీకరించారు.

బడ్జెట్టుకు పూర్వమే తేనీటి ధర పెంగిన విషయాన్ని వివరిస్తూ, శ్రీ దేశాయి కాఫీ, టీలపై సుంకం విధింపును సమర్థిస్తూ మాట్లాడుతున్న సమయంలో శ్రీ భూపేష్ గుప్తా ఇది జేబులు కొట్టేటటువంటి సత్వమని అన్నారు.

శ్రీ దేశాయి: నేను కాదనను. నేను జేబులు కొడతాను.

శ్రీ గుప్తా: మీరు జేబు దొంగనని అంగీకరించినందుకు చాలా సంతోషం.

శ్రీ దేశాయి: అది ప్రజల అనుమతితో జరుగుతున్నది. నేను జేబుదొంగనయితే మీరు బందిపోటు దొంగలు కావచ్చు.

శ్రీ గుప్తా: జేబు దొంగకంటె బందిపోటు ఎంతో గౌరవనీయుడైన వ్యక్తి.

భారత ప్రధానికి జాన్సన్ లేఖ

న్యూఢిల్లీ, జూన్ 22— ఢిల్లీలోని అమెరికా రాయబారి డి. వైర్స్ జె. ఎన్. గ్రీన్ నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకొని ప్రెసిడెంట్ జాన్సన్‌నుంచి ఒక లేఖను అందజేశారు.

పశ్చిమ ఆసియా సంక్షోభంపై శ్రీమతి ఇందిరాగాంధి ఇటీవల ప్రెసిడెంట్ జాన్సన్‌కు పంపిన వర్తమానానికి సమాధానంగా జాన్సన్ ఈ లేఖ పంపినట్లు తెలుస్తున్నది.

లోకసభలో గందరగోళం

మంత్రులపై ఆరోపణల సమస్యను తిరగదోడేయత్నంలో

న్యూఢిల్లీ, జూన్ 22— నిర్దిష్ట వ్యక్తులు జీతాలు తీసుకొనే వివరాలు గురించి వ్యక్తిగతమైన వివరణ ఇవ్వాలని పట్టుపట్టిన ఇండిపెండెంట్ పక్షనాయకుడు శ్రీ ఎస్. ఎం. బెనర్జీని బలవరచడంద్వారా నేడు లోకసభలో ప్రతిపక్ష పక్షాలు ఆ సమస్యను తిరిగి లేవదీయడానికి ప్రయత్నించాయి. ఈ సమయంలో సభలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది.

అంతకుముందు జనసంఘం గ్రూపు నాయకుడు శ్రీ వాజ్‌పాయ్ శ్రీ బెనర్జీపై సభ హక్కుల తీర్మానం కొనితీరవలసినదిగా ప్రయత్నించగా తన గదిలో జరిగిందేమిటో చెప్పవలసినదంటూ, స్పీకర్ దాదాపు తోసివుచ్చారు

శ్రీ బెనర్జీ ప్రకటనలో కొంత భాగాన్ని డిప్యూటీ స్పీకర్ దాదాపు కొత్త ఆరోపణలున్నవనే కారణంతో రికార్డుల నుంచి తొలగించారు.

"వివాదాస్పదమైన విషయాలను" వేటినీ లేవనెత్తగూడదనే షరతుపై డిప్యూటీస్పీకర్ శ్రీ భాదిల్కర్ ప్రకటన చేయడానికి శ్రీ బెనర్జీకి అనుమతించారు.

బెనర్జీ వ్యక్తిగత వివరణను అనుమతించాలని ఎస్ ఎస్ పి. నాయకుడు శ్రీ మధు లిమాయే డిప్యూటీ స్పీకర్‌కు విజ్ఞప్తి చేయడంతో సభలో గందరగోళం ప్రారంభమైంది.

స్వర్ణనియంత్రణ అభిప్రాయం

తాను విడనాడలేదని మురార్జీ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 22— దేశంలో సమర్థమైన స్వర్ణ నియంత్రణను కొనివచ్చే అభిప్రాయాన్ని తాను విడనాడలేదని ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి నేడు వెల్లడించారు.

బడ్జెట్టుపై సాధారణ చర్చకు సమాధానమిస్తూ ఆర్థిక మంత్రి, ప్రజల ఆయిష్టం కారణంగా తాను ప్రవేశపెట్టిన స్వర్ణనియంత్రణ అమలులో లేదని అన్నారు.

చినగంజాం సహకార సమష్టి వ్యవసాయక్షేత్రం

చినగంజాం, జూన్, 23—చినగంజాం సహకార సమష్టి వ్యవసాయ సంఘం ఇటీవల ఇక్కడ జరిపిన సర్వసభ్య సమావేశంలో దైరెక్టర్ల బోర్డును ఎన్నుకున్నారు.

అధ్యక్షులుగా శ్రీ వి. ఏ. ఆర్. విఠల్, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎం. స్వామిదాస్, కార్యదర్శిగా శ్రీ కే. రాఘవన్ ఎన్నికయ్యారు.

అల్యూమినియంపై, పాదరక్షలపై పన్నులలో పెదవారికి రాయితీలు

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు రాజ్యసభలో ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయ్ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 22—

పేద ప్రజలపై బరువును తగ్గించే నిమిత్తం తన బడ్జెట్టులోని పన్నులభారాన్ని సడలించే విధానాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ నేడు లోకసభలో తెలియజేశారు

బడ్జెట్టుపై ఆరు రోజులపాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ దేశాయ్ నైలాన్, అల్యూమినియం పరిశ్రమలలో సంపాదించిన పెద్ద పెద్ద లాభాలను పరిగ్రహించడానికే బాటిపై పన్నులువేయడం జరిగిందని చెప్పారు

అల్యూమినియం, అల్యూమినియం పాత్రల విషయంలో, అవి ఎక్కువగా పేద వర్గాలవారు ఉపయోగిస్తారు కనుక సాధ్యమైనంత వరకు పేదలపై బరువు పడకుండా చూడాలని ప్రభుత్వంచూస్తున్నట్లు చెప్పారు.

పేదలనుంచి ఏర్యాదులులేని విధంగా పన్నులను సరిచూడడానికి ప్రయత్నిస్తున్నట్లు కూడా ఆయన చెప్పారు.

పాదరక్షలపై పన్నుల విషయంలోకూడ పేదవాళ్లకు ఏ విధంగా రాయితీ చూపాలనే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు ఆర్థిక మంత్రి తెలియజేశారు.

ఫ్యాక్టరీల ద్వారా జరిగిన పాదరక్షల మొత్తం ఉత్పత్తిలో 15 శాతం వరకు మాత్రమే పాదరక్షలపై పన్ను పడినట్టు ఈ పన్ను ప్రభావం ఫ్యాక్టరీలపైనవే ఎక్కువ తుందని. ఎక్కువ భాగంపై పడలేదని అన్నారు.

జత ఎనిమిది రూపాయలకు తక్కువ వెలజేసే పేదలు వాడే పాదరక్షల విషయంలో రాయితీ చర్యలను గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు ఆయన వివరించారు.

ఆర్థిక బిల్లును ప్రవేశపెట్టినప్పుడు ఏమి నిర్ణయం జరిగింది తెలియజేయగలరా అని శ్రీ దేశాయ్ తెలియజేశారు

టీ, కాఫీలపై విధించిన సుంకాలనుకూడా ఆయన సమర్థించారు. విదేశమారకాన్ని సంపాదించే అవసరాన్ని గుర్తించాలని ఎగుమతులను పెంచాలని చెప్పారు.

తక్కువరకం తేయాకుపై కిలోగ్రాముకు 12 పైసలు మాత్రమే సుంకం పడిందని. అంటే పౌనుకు అయిదు పైసలేనని, తన్పుటిలో కొంచెం తగ్గించుకొంటే అదనంగా చెల్లించవలసిన పనిలేదని ఆయన వివరించారు.

చిన్న తరహా వార్తా పత్రికలకు సహాయపడే నిమిత్తం వార్తా పత్రికలపై కొనుగోలు రేట్లను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు తెలియజేశారు.

రక్షణ వ్యవస్థలో ప్రభుత్వం పొదుపు చర్యలు గైకొన్నదనే విషయాన్ని ఆర్థిక మంత్రి తిరస్కరించారు.

మన సరిహద్దులపై భయాందోళన పరిస్థితులు నెలకొని వున్నంతవరకు మనం పెరిగిన ఖర్చులో కోతపుండబోదని ఆయన స్పష్టం చేశారు.

బ్యాంకుల జాతీయకరణ విషయాన్ని ప్రస్తావించలేదని కొందరు సభ్యులు చేసిన విమర్శను ప్రస్తావించి, శ్రీ దేశాయ్ బ్యాంకులను సాంఘిక ప్రయోజనాలకుఅనుగుణంగా చేసేపథకం ప్రభుత్వం పరిశీలనలో కలదని. రెండు మాసాలలో ఇది పూర్తికాగలదని చెప్పారు.

ఈ పరిశీలన తర్వాత ప్రభుత్వం తన పెట్టిన ఉద్దేశాన్ని తాను చెప్పగలనని ఆయన అన్నారు.

ఇండియాకు చైనా నిరసన

తమ విమానం రాకకు తిరస్కరించినందుకు

న్యూఢిల్లీ, జూన్ 22—గత శుక్రవారం ఎంబసీ వెలువల జరిగిన సంఘటనలో గాయపడిన చైనా పౌరులను తీసుకొని వెళ్ళడానికి న్యూఢిల్లీకి విమానం పంపే విషయమై తాను పంపిన పెద్ద పరిష్కారానికి చైనా ప్రభుత్వం విమానాన్ని పంపడం "న్యాయం, అవసరం" అని ఆ నోటిలో తెలియజేశారు.

ఈ చైనా నోటను నిన్న పీకింగ్‌లో భారత దౌత్య కార్యాలయానికి అందజేశారు.

భారత ప్రభుత్వం తన సమాధానంలో అనేక బాధలకు గురి అవుతున్న ఇండియా దౌత్య కార్యాలయోద్యోగుల కుటుంబాలను తీసుకొనివెళ్ళడానికి పీకింగ్‌కు ఇండియా విమానాన్ని పంపే విషయంలో చైనా అంగీకరించనందుకు ఆశ్చర్యం వ్యక్తం చేసింది.

ఈ జవాబును ఇక్కడ చైనీస్ దౌత్య కార్యాలయానికి నేటి రాత్రి అందజేశారు.

కాంగ్రెసు పార్టీ పునరుజ్జీవనం

సోషలిస్టు ఫోరం సూచనలు

న్యూఢిల్లీ, జూన్ 23—కాంగ్రెసుపార్టీ పునరుజ్జీవనానికి, అది దేశపునర్నిర్మాణంలో చారిత్రాత్మకమైన పాత్ర నిర్వహించడానికి కాంగ్రెసు సోషలిస్టు ఫోరమ్ సదస్సు నిన్న పలు సూత్రాల పథకాన్ని ఆమోదించింది.

80 మంది పార్టీ మెంటు సభ్యులు, ఆలిండియా కాంగ్రెసు కమిటీ సభ్యులు కాంగ్రెసు కార్యకర్తల పాల్గొన్న ఈ సదస్సుకు శ్రీ ఎస్. ఎన్. మిశ్రా అధ్యక్షత వహించారు.

సమైన సోషలిస్టు పార్టీగా రూపొందించే నిమిత్తం కార్మికవర్గం, శ్రామికవర్గం, మేధావుల నుంచి ఎక్కువ మందిని పార్టీలోకి తీసుకోవాలని ఈ సదస్సు సూచించింది

అన్ని స్థాయిలలోను కార్యకర్తలను సృష్టించే ప్రాతిపదికపై కాంగ్రెసు సంస్థను పునర్నిర్మించాలని నేడు ఇక్కడ ప్రారంభం కానున్న ఆలిండియా కాంగ్రెసు కమిటీ సమావేశానికి ఈ సదస్సు విజ్ఞప్తిచేసింది.

ప్రజల మానసికావేశాలను, ఆందోళనలను పెంచడానికి సంఘటిత సత్యాగ్రహాన్ని కొనసాగించేటటువంటి, సంస్థను గ్రామస్థాయి నుంచి నుండి కార్యకర్తల ప్రాతిపదికపై పునర్నిర్మించాలని సోషలిస్టు ఫోరం సూచించింది.

అభివృద్ధి కార్యక్రమాలను కాకా పోణామాలను గమనిస్తూ వాటిపై ఉపదేశకులను తయారుచేయడానికి ఎ. ఐ. సి. సి.! పొలిటికల్ సెక్రటేరియట్‌ను ఏర్పాటుచేయాలని కూడా ఈ సదస్సు సూచించినది.

ఈ సెక్రటేరియట్‌లో అధిష్ఠాన పరం సభ్యులు, తగు అనుభవం, అవగాహన కలిగిన మేధావులు అయిదుగురు వుండాలని కూడా ఈ సదస్సు సూచించింది.

ఈ సెక్రటేరియట్‌లో ఒక విభాగం కొన్ని రాష్ట్రాలలో ప్రతిపక్షంగావున్న కాంగ్రెసు పార్టీ పాత్రను మారుస్తూ వుండాలని కూడా సూచించారు.

పార్టీ లక్ష్యాల అమలుకు తరచు సమీక్షించడానికి, ఎప్పటికప్పుడు యాంత్రాంగాన్ని ఏర్పాటుచేయాలని సోషలిస్టు సదస్సు సూచించింది.

ప్రణాళిక అభివృద్ధి ఆర్థిక ధోరణులను పరిశీలిస్తూ వుండడానికి ఆర్థిక వ్యవస్థ ప్రణాళికలపై ఉన్నత సంఘాన్ని ఏర్పాటు చేయడం అవసరమని సోషలిస్టు ఫోరం అభిప్రాయపడుతున్నది.

రాష్ట్రాల స్థాయిలో కూడా ఇట్టి సంస్థలనే ఏర్పాటు చేయవచ్చునని ఈ సదస్సు పేర్కొన్నది.

కేంద్రప్రభుత్వం రేట్ల సరళం తన ఉద్యోగులకు కరవు భత్యాన్ని చెల్లించడానికి హామీపడ్డ్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించినట్టు నిర్ణయించారు.

పీకింగ్‌లోని ఇండియా రాయబార కార్యాలయంలో రెండవ కార్యదర్శిగా పనిచేసి, రెడ్‌గార్డుల దౌర్జన్యానికి గురిఅయిన శ్రీ రఘునాథ్ మీనన్ మొన్న ఢిల్లీలో ప్రధాని ఇందిరతో సంభాషణలు జరిపారు.

జాన్సన్‌తో చర్చలకు కోసిగిన్ సుముఖత

హారిమన్ గృహంలో సమావేశానికి అవకాశాలు

న్యూయార్కు, జూన్ 22 — తాను మాస్కో బయలుదేరి వెళ్ళేలోగా ప్రెసిడెంట్ జాన్సన్ కలుసుకోవచ్చునని నిన్న ఇక్కడ పోలాండ్ ప్రధాని అలెగీ కోసిగిన్ సూచించారు.

తన కార్యక్రమాన్ని గురించి, లేకపోతుల గుచ్చిగుచ్చి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, శ్రీ కోసిగిన్ ఇలా అన్నారు:

"మేము ఎప్పుడు సమావేశమౌతామో మీకు తెలియజేస్తాము. ఇంకా ఏమి విశేషం కాలేదు"

కాగా, జాన్సన్-కోసిగిన్ సమావేశం నేడు అమెరికా సంచార రాయబారి మాస్కోలో మాజీ రాయబారి శ్రీ అవెరిహారిమన్ గృహంలో జరిగవచ్చునని సమితిలో వదంతులు ప్రబలాయి.

ఇట్టి సమావేశం ఎక్కడ ఎప్పుడు జరుగుతుందనే విషయమై సందేహాలు వున్నప్పటికీ ప్రెసిడెంట్ జాన్సన్ తనను లేనుకుండా అమెరికానుంచి సోవియెట్ నాయకులు తిరిగి వెళ్ళరువ్వబోరని సమితిలోని ప్రతినిధి వర్గాలు విశ్వసిస్తున్నాయి.

కాంతి సంధానానికు తాను ఎప్పుడైనా, ఎక్కడికైనా వెళ్ళడానికి తాను సిద్ధమనైవున్నట్టు ప్రెసిడెంట్ జాన్సన్ పదే పదే ప్రకటిస్తూ వచ్చిన విషయాన్ని వారు జ్ఞప్తికి తెచ్చారు.

ప్రెసిడెంట్ జాన్సన్‌తో సమావేశానికి శ్రీ కోసిగిన్ ఇతూహలాలైవున్నప్పటికీ కొన్ని కారణాలవల్ల ఆయన అందుకు అంగీకరించడం లేదని పెక్కుమంది ప్రతినిధులు భావిస్తున్నారు.

ప్రస్తుత సందర్భంలో తాను వాషింగన్ వెళ్ళి జాన్సన్‌తో సమావేశం జరిపితే అరబ్‌లలో అనుమానాలు కలగడానికి తావుగలదని, రష్యన్‌లను దుష్యబడడానికి పీకింగ్‌కు మరొక అవకాశం కల్పించినదవుతుందని రష్యన్ నాయకులు భావిస్తూ వుండవచ్చునని వారు చెబుతున్నారు.

కాబట్టి హారిమన్ గృహంలోనో లేక జాన్సన్ అప్త మిత్రులు మరొకరి ఇంటిలోనో ఇట్టి సమావేశం జరపడి సముచితం కాగలదని భావిస్తున్నారు.

మార్కెటులో పొగాకు సిల్వల సమస్య

చర్చించడానికి 29వ తేదీన సమావేశం ఏర్పాటుచేసినట్టు అసెంబ్లీలో మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 22 — పొగాకు మార్కెట్టులో ఏర్పడిపోయే నిల్వలను గురించి చర్చించడానికి జూన్ 29 వ తేదీ ఇక్కడ ఒక సమావేశం జరుగుతుందని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడు శాసనసభలో ప్రకటించారు

శ్రీ నాదిలాల గోపాలకృష్ణయ్య తెచ్చిన కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానమిస్తూ వ్యవసాయ శాఖ మంత్రి ఈ సంవత్సరం పొగాకు ఉత్పత్తి 220 లక్షల కిలోలు అని తెలిపారు దీంట్లో 110 లక్షల కిలోల అమ్ముడు కాగా మిగిలింది నిలవ వున్నదని చెప్పారు.

ఈ పొగాకు కొనడానికి ముందుకు వచ్చిందనీ, అయితే ఇటీవల యుద్ధం వల్ల ఎగుమతులు లేకుండాపోయాయని చెప్పారు.

ఇతర దేశాలు పొగాకు కొనేటట్టు కృషి జరుగుతున్నదని కూడా శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు తెచ్చిన ఒక కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానమిస్తూ పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ ఎన్. రాజ్యలక్ష్మి కొరతకు ప్రధాన కారణం కోటాలో కోతయేనని తెలియజేశారు.

అయితే, బ్లాక్ మార్కెట వర్తకులకు ఎలాంటి అవకాశాలు లేకుండా సరఫరాలను క్రమబద్ధం చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు గైకొంటుందని ఆయన హామీ ఇచ్చారు.

"పశ్చిమాసియా సమస్యపై భద్రతాసంఘం మాత్రమే తగు నిర్ణయం గైకొనాలి"

— జనరల్ అసెంబ్లీలో ఫ్రాన్స్ సూచన

న్యూయార్కు, జూన్ 22—

పశ్చిమ ఆసియా సంక్షోభంపై ఎటి నిర్ణయమైనా గైకొనవలసినది భద్రతా సంఘమేనని ఫ్రాన్స్ నేడు జనరల్ అసెంబ్లీలో స్పష్టంచేసింది.

జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రెంచి ఓటుచేసే పశ్చిమ ఆసియా సంక్షోభం పరిష్కారానికి సంప్రతింపులేవైనా జరిగేవేదికలో వాటిలో ఫ్రాన్స్ మధ్యవర్తిగా వుండడం కష్టం కాగలదని వారు చెప్పారు

ప్రెసిడెంట్ డిగోల్ బుధవారం చేసిన ప్రకటనలో ఇజ్రాయెల్‌ను తీవ్రంగా ఖండించారు. అయితే అమెరికాను కూడా తీవ్రంగా నిందించారు

ఢిల్లీ ప్రదర్శకులపై బాష్పవాయు ప్రయోగం

న్యూఢిల్లీ, జూన్ 23—ఢిల్లీలో ముస్లింలు ఎక్కువగా నివసించే జామా మసీదు ప్రాంతంలో మొన్న ఉద్రిక్తపూరితమైన తతంగం ఏర్పడగొట్టడానికి పోలీసులు బాష్పవాయుప్రయోగం జరిపారు. ఒక డజనుమంది వ్యక్తులు గాయపడ్డారు వారిలో అరుగురు పోలీసులు ఉన్నట్టు తెలుస్తున్నది.

ఈ సందర్భంలో వలువురిని అరెస్టు చేసినట్టు డిప్యూటి కమిషనర్ శ్రీ వి. ఎన్ టాండన్ లేకరులకు చెప్పారు. హోంశాఖ సబ్ డివిజన్‌లో పూర్తిగా ఒకవారం రోజులపాటు 144 సెక్షన్ విధించినట్టు తెలియజేశారు.

ధృవపడని వార్తల ప్రకారం నూరు మందికి పైగా అరెస్టు చేయబడినట్టు తెలుస్తున్నది.

ఈ సంఘటనను గురించి వివరిస్తూ నిన్న సాయంత్రం 5-30 గంటలకు అయిదువేల మంది ఈ ఊరేగింపు ఫతేపూరి నుంచి ప్రారంభమైనదని 8.40 వరకు ఎటి సంఘటన జరగలేదని శ్రీ టాండన్ అన్నారు.

అత్యయిక స్థితి కొనసాగింపుకు ప్రధాని సమర్థన

న్యూఢిల్లీ, జూన్ 22— అత్యయిక స్థితి కొనసాగింపును ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సమర్థించినట్టు తెలుస్తున్నది.

తనను కలుసుకొన్న ఎంతోమంది పార్లమెంటు సభ్యులతో శ్రీమతి గాంధి మాట్లాడుతూ ఆహారం విషయంలో మాత్రమేకాక విదేశాల నుంచి కూడా ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న ఈ తరుణంలో అత్యయికస్థితి కొనసాగింపు అవసరమని చెప్పారు.

ప్రతిపక్ష నాయకుల విమర్శ

అత్యయిక పరిస్థితి కొనసాగగలదని నేటి ఉదయం హోం మంత్రి చేసిన ప్రకటనను పార్లమెంటులోని ప్రతిపక్ష నాయకులు తీవ్రంగా నిరసించారు.

పి.ఎస్.పి గ్రూపు నాయకుడు శ్రీ ఎస్. ఎస్. దిన్హేదీ అత్యయికస్థితిని కొనసాగించాలని విన్నయించడం ప్రజల విశ్వాసాన్ని భంగపరచడమేనని అన్నారు.

అత్యయిక పరిస్థితిని కొనసాగించడం రాజ్యాంగాన్ని, భారత ప్రజలను మోసగించడమని ఎస్ ఎస్ పి నాయకుడు శ్రీ మధు లిమాయే వ్యాఖ్యానించారు.

అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ హోం మంత్రి ప్రకటన క్రూరమైనదని అన్నారు.

జూలై ఒకటవ తేదీన అత్యయిక స్థితిని తప్పక రద్దుచేస్తారని ఇటీవల ప్రకటించిన తర్వాత ఈ ప్రకటన విస్మయకరంగా వున్నదని డి. ఎం.కె. నాయకుడు అన్నారు.

రైల్వేలతో రోడ్డు రవాణా పోటీ

లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, జూన్ 23— రైల్వేలతో రోడ్డు రవాణా పోటీ జరిగే వాణిజ్యం రోడ్డు రవాణాకు పోవడం అభివృద్ధి దశలో జరిగే సహజనిర్దిష్టమైన పరిణామమేనని రైల్వేశాఖ మంత్రి శ్రీ పూనాచా నిన్న లోకసభలో వివరించారు.

రోడ్డు రవాణా రైల్వేలుచేసే వస్తువుల రవాణాను పాలు చేసుకొనడం సహజమని, అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఈ పరిణామం సాధారణమేనని ఆయన చెప్పారు.

సభవారు కోత తీర్మానాలన్నింటికి తిరస్కరిస్తూ, 149 కోట్ల రూపాయల మొత్తానికి గ్రాంట్లు మంజూరుచేశారు.

పీకింగ్ విజ్ఞప్తికు ఇండియా తిరస్కృతి

విమానాలు పంపుకొవడం ఇచ్చిపుచ్చుకొనే పద్ధతిలో వుండాలని ఢిల్లీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూన్ 22—

ఇక్కడ చైనా దౌత్య కార్యాలయానికి చెందిన కొందరు సిబ్బందిని తీసుకొని వెళ్ళడానికి న్యూఢిల్లీకి ప్రత్యేక విమానాన్ని ఏకపక్షంగా పంపడాన్ని అంగీకరించాలనే "విజ్ఞప్తి"ని భారత ప్రభుత్వం నేడు తిరస్కరించింది.

భారత సిబ్బందిని కొనివచ్చే నిమిత్తం పీకింగ్ ప్రత్యేక విమానాన్ని పంపే విషయంలో భారత ప్రభుత్వం ఆమోదతలోనే వున్నదని ఇచ్చిపుచ్చుకొనే పద్ధతిపై చైనా ప్రభుత్వానికి ఈ విషయంలో అనుమతి నివ్వడానికి అభ్యంతరంలేదని నేటి సాయంత్రం చైనా ఎంబసీకి అందజేసిన నోటిలో వివరించారు.

భారతీయ సిబ్బందిని కొని రావడానికి ఇండియా విమానం పీకింగ్ వెళ్ళడాన్ని చైనా ప్రభుత్వం అనుమతించని విషయంలో, భారత ప్రభుత్వం, చైనా విమానం ఇండియా రావడాన్ని అంగీకరించవదని ఆ నోటిలో తెలియజేశారు.

చైనా "విజ్ఞప్తి"గల ఒక నోటను పీకింగ్‌లో భారత దౌత్య కార్యాలయానికి అందజేశారు.

చైనీస్ ఎంబసీముందు గత శుక్రవారం జరిగిన సంఘటనకు భారతప్రభుత్వం ప్రోద్బలమున్నదని చైనీస్ నోటలోగల సూచనను ఇండియా తన నోటలో విస్పష్టంగా విరాకరించింది.

పీకింగ్‌లోని భారత దౌత్య ప్రతినిధులపై పూర్తిగా న్యాయరహితమైన నేరాన్ని మోపి వారిపై అమానుష కృత్యాలు జరపడంవల్ల ఉత్పన్నమైన ఉద్రేకం ఈ సంఘటనకు కారణమని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ చాగ్లా పార్లమెంటులో విదరించారని ఆ నోటలో తెలియజేశారు.

ప్రవర్తన మహమ్మద్ జస్టదినోత్సవాన్ని 21 వ తేదీన హైదరాబాదులో వైభవోపేతంగా జరిపినట్టు హైదరాబాద్ వార్త.

రాష్ట్ర అసెంబ్లీలో పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టి సభ్యులు

16 మంది కాంగ్రెసుపార్టీలో చేరగలరట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

హైదరాబాద్, జూన్ 22— రాష్ట్ర అసెంబ్లీలో పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టికి చెందిన 16 మంది సభ్యులు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలో చేరనున్నారు.

కాంగ్రెసు సభ్యులతోపాటు వారికి కూడా సభలో సీట్లు కేటాయించవలసిందిగా స్పీకర్‌ను అధ్యర్థిస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి 27 వ తేదీన ఒక ప్రకటన చేయగలరని తెలుస్తున్నది.

ఈ 16మంది సభ్యులు 1962 ఎన్నికలలో కాంగ్రెసు టిక్కెట్టుకోసం దరఖాస్తు పెట్టుకొనినందువల్ల వారు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలో చేరడానికి అధిష్ఠానవర్గం అనుమతి నిచ్చినట్టు తెలుస్తున్నది.

రాష్ట్ర అసెంబ్లీలో పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టీ సభ్యుల సంఖ్య 32 కాగా 16 మంది సభ్యులు పార్టీని విడిచివెళ్ళడంలో తమ భవిష్యత్తును విస్మరించుకొనడానికి త్వరలో సమావేశ మౌతారు.

బొగ్గుగనుల కార్మికుల వేజ్ బోర్డు సిఫార్సులు

నిర్ణయాలను ఒక నెలలో ప్రకటించగలమని శ్రీ హాథీ

న్యూఢిల్లీ, జూన్ 23 — బొగ్గుగనుల కార్మికుల వేతన నిర్ణాయక సంఘం సిఫార్సులపైన తన నిర్ణయమేమిటో ప్రభుత్వం ఒక నెలలోపల ప్రకటించగలదని కేంద్ర కార్మికమంత్రి శ్రీ రఘునాథ్‌సింగ్ హాథీ మొ

నాల్గవ ప్రణాళికలో మొత్తం 522 కోట్ల వ్యయం

ఆంధ్రప్రదేశ్ 1967-68 బడ్జెట్‌లో వెల్లడి

హైదరాబాద్, జూన్ 23 — ఆంధ్రప్రదేశ్ 1967-68 బడ్జెట్ ప్రతిపాదిస్తూ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చేసిన ప్రసంగంలో హెచ్చు భాగాన్ని నిన్ననే ప్రకటించాము. మిగిలిన భాగం ఈ దిగువ ప్రచురిస్తున్నాము. — ఎడిటర్, "ఆంధ్రజ్యోతి"]

సేకరణ : ఎగుమతి

41 వేల టన్నుల వరి, ధాన్యంతో సహా 5 లక్షల టన్నుల బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు సేకరించింది. ఇందులో సుమారు 31 వేల టన్నుల వరి పిత్తనం ధాన్యంతోపాటు దాదాపు 3 3 లక్షల టన్నుల బియ్యాన్ని బీహార్ రాష్ట్రానికి ఎగుమతి చేసింది ఈ యావత్తు కేంద్ర సేకరణలో జమ అవుతుంది. అందులో అత్యధిక భాగం ఆంధ్రప్రదేశ్ దే. వివిధ రాష్ట్రాల నుంచి పుడ్ కార్పొరేషన్ సేకరించిన సుమారు 5 లక్షల టన్నుల బియ్యం ఒక్క ఆంధ్రప్రదేశ్ నుంచే సేకరించబడ్డాయి. స్థానిక అవసరాలకుగాను రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 1 7 లక్షల టన్నులు సేకరించింది.

1967 ఏప్రిల్‌లో ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో కేంద్ర సేకరణకు 6 లక్షల టన్నుల బియ్యాన్ని సమకూర్చుతానని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. కాని మన ప్రస్తుత అవసరాల దృష్ట్యా, ఈ ఏడాది 5 లక్షల టన్నులకంటె ఎక్కువ ఎగుమతి చేయలేము. మనఅవసరాలే నెలకు కనిష్ఠం 25 వేల టన్నులు కాబట్టి, ఈ పంట సంవత్సరానికి బియ్యాన్ని 3 లక్షల టన్నులకు తక్కువ కాకుండా సేకరించవలసి వుంటుంది. రెండు లక్షల టన్నుల గోధుమను, మైలోను ఈ ఏడాది సమకూర్చి చేయవలసిందిగా మనం కోరిన కోరికకు కేంద్ర ప్రభుత్వం ఒప్పుకుంది. ఇప్పటివరకు, 20 వేల టన్నుల (దిగుమతి అయిన) మైలో, 82 వేల టన్నుల (దిగుమతి అయిన) గోధుమ మనకు అందాయి.

సెనగవన్నె విషయంలో మనకు చాలా తక్కువ రాష్ట్రం. 35 వేల టన్నుల సెనగ వన్నును కేటాయించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరాం. ఇంతవరకు 4 వేల టన్నులు మాత్రమే అందాయి, త్వరగా సరకును అందించవలసిందిగా ఆహార సంస్థను కోరడమైంది. కొంచెం కొంచెంగా వస్తోంది సరకు.

పంచదార

1967 మార్చి వరకు నెలకు 12,870 టన్నుల పంచదార చొప్పున కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తోంది. ఈ నెల 7,520 టన్నులకు కేటాయింపు తగ్గింది. కేటాయింపును పెంచవలసిందిగా కోరాం.

సేకరణ విధానం

బియ్యం విషయంలో ఆంధ్ర వరేళీ మిగులు రాష్ట్రం. రాష్ట్రంలో బియ్యపు మిలులుకూడా సుసంఘటితంగా వున్నాయి. తత్వరితంగా లెవీ విధానంద్వారా మిల్లుల నుంచి బియ్యాన్ని సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో పండే వరిలో దాదాపు సగం ధాన్యాన్ని మిల్లుపట్టే హల్లపు రాష్ట్రమంతటా చాలా వున్నాయి. హల్లల నుంచి వచ్చే బియ్యం 5 నుంచి 6 శాతం వరకూ తగ్గుతుంది. ఇందుకు కారణం నూకలు ఎక్కువ భాగం వుండడం, ఇలా పరిస్థితులను వుంచటం శాస్త్రీయంగా వ్యవహారికి లేవి వుండదు. వ్యాపారపు పన్నులు చెల్లింపు వుండదు. సేకరణ విధానానికి ఇవాళ పెద్ద ప్రతిబంధకం, ఇలాంటి మిల్లులను కూడా అదుపులోపెట్టే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తోంది.

రెండవ పైదు వరి ధరలను క్వింటాల్‌కు రూ. 4 చొప్పున ప్రభుత్వం పెంచినప్పటికి ఇటీవల వారాలలో మిల్లులకు మామూలుగా వచ్చే వరిధాన్యం సరిగా రావడంలేదు. అయిదు నెలలలోపు దాదాపు 3లక్షల టన్నులను ఇంకా సేకరించవలసివుంది. కాబట్టి జిల్లాలలో ప్రచారం బాగా వ్యాప్తిచేయవలసి, ఇంకా ధాన్యాన్ని, బియ్యాన్ని విడుదలచేయవి విధంగా సమస్యలకు మిగులు సరకును విడుదల చేయవలసిందిగా సమస్యచెప్పవలసి కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. చిన్న ఉత్పత్తిదారులనుంచి సేకరించవలసిన కూడా ఆదేశించడ మైంది.

బియ్యం కొనడంతోపాటు పంటకాలంలో కంట్రోలు ధరలకు మార్కెట్టులో లభించే కొత్త పంట ధాన్యాన్ని సేకరించవలసిందిగా కూడా ఆహార సంస్థకు చెప్పడమైంది. అయితే ఇందుకు విస్తారంగా పెట్టుబడి కావాలి, సంఘటితమైన సంస్థ కావాలి. రాష్ట్రంలో గోదాములకు లోటు లేదు, కాని ఆదరణలో ఆహార సంస్థ కొన్ని ఇబ్బందుల నెదుర్కొంటోంది. అందుమూలంగా విస్తారంగా వరిధాన్యాన్ని కొనలేకుండా వుంది.

ధరల తగ్గింపు చర్యలు

